41)భుపాలం

ప॥ మేలుకో శృంగారరాయ మేటి మదనగోపాల। మేలుకోవె నాపాల ముంచిన నిధానమా॥

చ॥ సందడిచే గోపికల జవ్వనవనములోన। కందువందిరిగే మదగజమవు।
యిందుముఖి సత్యభామ హృదయ పద్మములోని। గంధము మరిగినట్టి గండు తుమ్మెద॥

చ॥ గతిగూడి రుక్మిణికౌగిట పంజరములో। రతిముద్దు గురిసేటి రాచిలుకా।
సతుల పదారువేల జంట కన్నుల గలువల-। కితమై పొడిమిన నా యిందు బింబమ॥

****************************************************************************************************



****************************************************************************************************

చ॥ వరుసం గొలనిలోని వారి చన్నుంగొండలపై। నిరతి వాలిన నా నీలమేఘమా।
శిరనురమున మోచి శ్రీవేంకటాద్రి మీద। గరిమ వరాలిచ్చే కల్పతరువా॥